విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 07, డిసెంబరు 2025

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.జులేఖ, అంగన్వాడి యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రకళ, జిల్లా డిప్యూటీ కార్యదర్శి సీతా మహాలక్ష్మి, ఏఐటీయూసీ నంద్యాల పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులుతో కలిసి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య నంద్యాల జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్‌కి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుంకయ్య మాట్లడుతూ రాష్ట్రంలోని అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, 1810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, సెంటర్ నిర్వహకులకు ఫోన్లు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో పేదగర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు, అనేక సేవలు అందిస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదన్నారు. అంగన్వాడీలకి వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం చేయాలని 2023 డిసెంబర్‌లో 42 రోజుల పాటు సమ్మె నిర్వహించమన్నారు. సమ్మె ముగింపు సందర్భంగా 2024 జూలైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ నేటి వరకు వేతనాలు పెంచలేదని, రాష్ట్రంలో ఇటీవల 4687 మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తూ జీఓ ఇచ్చినందుకు అభినందనలన్నారు. ఇంకా 1810 మినీ సెంటర్లకు అర్హత లేదని మెయిన్ సెంటర్లుగా మార్చలేదని, కొంత మంది మినీ వర్కర్లకు 10 వ తరగతి పాస్ అయిన మెయిన్ సెంటర్లుగా అప్గ్రేడ్ చేయలేదని, గ్రాట్యూటీ జీఓ నెం.8 ను సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గైడ్ లైన్స్ రూపొందించలేదన్నారు. సంక్షేమపథకాలు అమలు కావడంలేదని, హెల్పర్ల ప్రమోషన్లో రాజకీయ జోక్యం వలన అర్హులకు ప్రమోషన్లు రావడంలేదన్నారు. సెంటర్ నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పనిచేయనందువల్ల ఫేస్ యాప్, ఆన్లైన్ వర్క్ చేయటానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం ఇస్తున్న స్నాక్స్ ఆపివేశారని ఆయన తెలిపారు. సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా డిశంబర్ 12వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఏఐటీయూసీ,సిఐటియు ,ఐఎఫ్టియు, అనుబంధ అంగన్వాడి వర్కర్స్ మూడు యూనియన్ల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తెలియజేస్తున్నామన్నారు.

స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన కల్పించండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నల్లి, ఇతర కీటకాల ద్వారా సంక్రమించే స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా రాపిడ్ రెస్పాన్స్ బృందాలను ఆదేశించారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో స్క్రబ్ టైఫస్ వ్యాధి నియంత్రణపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు. సమావేశంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ మల్లీశ్వరి, డిఎంహెచ్వో వెంకటరమణ, రాపిడ్ రెస్పాన్స్ టీం సభ్యులు శ్రీనివాసరావు రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు కాకుండా గ్రామ ప్రజలను అప్రమత్తం చేస్తూ అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. జ్వరం లక్షణాలు కనబడిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించేలా జిల్లా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్క్రబ్ టైఫస్ అని పిలిచే ఈ వ్యాధి చిగ్గర్ అనే చిన్న పురుగు కాటు వల్ల వస్తుందని, ముఖ్యంగా పొలాలు, గడ్డి ప్రదేశాలు, పొదలు, పశువుల కాటిళ్లు వంటి ప్రాంతాల్లో ఈ పురుగులు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని డాక్టర్లు కలెక్టర్ కు నివేదించారు. చిగ్గర్ కాటు వేసిన ప్రదేశంలో నల్లని మచ్చ (ఎస్కార్) కనిపించడం ఈ వ్యాధి లక్షణమన్నారు. 5 రోజులకుపైగా జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, బలహీనత, శ్వాసలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తే స్క్రబ్ టైఫస్ అనుమానం కలుగుతుందని, రక్త పరీక్ష ద్వారా ఈ వ్యాధిని నిర్ధారించవచ్చని తెలిపారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లెలోని ఎస్సీ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్ నందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు మూలింటి పెద్ద మునయ్య మాదిగ, నంద్యాల జిల్లా ప్రపంచ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు టంగుటూరి సీనయ్య చేతుల మీదుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.ప్రతాప్, ఎస్ జె బదునాయక్ టీచర్,పసుపుల ఎర్రన్న ,పసుపుల కంబగిరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

కాశిరెడ్డి నాయన ఆరాధన మహోత్సవాల్లో కాటసాని

విశాలాంధ్ర - సంజామల : సంజామల మండలం ముక్కమల్ల గ్రామ సమీపంలో గల అల్వకొండ క్రాస్ రోడ్ నందు శ్రీ కాశిరెడ్డి నాయన ఆరాధన మహోత్సవ కార్యక్రమంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసీపీ రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి పాల్గొని కాశిరెడ్డి నాయనను శనివారం దర్శించుకొన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కమల్ల గ్రామ వైసీపీ నాయకులు పోచా శీలా రెడ్డి, ఆకుమల్ల గ్రామ వైసీపీ నాయకులు గౌరు, నాగేశ్వర్ రెడ్డి, సింగనపల్లె పుల్లారెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలి

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : సమాజంలో ప్రతి మహిళ ఆర్థికంగా స్వావలంబన సాధించాలని డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి అన్నారు. శనివారం కోవెలకుంట్ల పొదుపు భవనంలో వెలుగు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. నంద్యాల జిల్లాలోని 16మండలాలలోని మండల మహిళా సమాఖ్యలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. డీపీఎం హనుమాన్ నాయక్, శిక్షకులు క్రిష్ణ మూర్తి, శ్రీనివాసులు, వెలుగు సిబ్బంది ఏపీఎం శేఖర్ ,సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

నిరుపేదకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని ముత్యాలపాడు బస్టాండు కాలనీకి చెందిన ఓనిరుపేదకు ప్రముఖ పారిశ్రామికవేత్త చక్రం షబ్బీర్ ఆర్థిక సహాయం శనివారం అందజేసారు. స్థానిక కాలనీలో ఫరూఖ్ గ్యాస్ పొయ్యిలు మరమ్మత్తులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. నిరుపేద వృద్ధిలోకి రావాలని తలచి అతనికి చేయూత నిచ్చేందుకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేసారు. కార్యక్రమంలో ముల్లా ఖాదర్‌బాష, షపి, నూర్‌భాష, చాంద్‌భాష, మాబుహుసేన్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహ రహిత సమాజానికి పాటుపడదాం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : బాల్య వివాహ రహిత సమాజానికి అందరూ కృషి చేయాలని జిల్లా బాలల సంరక్షణ అధికారి సునంద కుమారి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల నందు ప్రిన్సిపల్ లక్ష్మీ సరోజ ఆధ్వర్యంలో బాల్య వివాహాల వలన నష్టాలపై విద్యార్థినిలకు, అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన సదస్సును నిర్వహించారు.బాల్య వివాహాలు సమాజానికి హానికరమని ఎన్నో నష్టాలు కలిగిస్తాయన్నారు. చట్టరీత్య నేరమన్నారు. పోక్సో చట్టం, బాల్య వివాహాల వలన కలిగే నష్టాలు, బాలల హక్కులపై సమగ్రంగా వివరాలను తెలిపారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ శివమ్మ,ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలకు పుట్టినిల్లు ఆత్మకూరు

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : క్రీడల్లో ఆత్మకూర్ పట్టణం రాష్ట్రం లోనే గుర్తింపు ఉందని ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు రేడియం నూర్ అన్నారు. శనివారం పట్టణంలో ఈనెల 8, 9 వ తేదీ జరిగే రాష్ట్రస్థాయి నైట్ వాలీబాల్ టోర్నమెంట్‌కి సంబంధించిన కరపత్రం విడుదల చేశారు. ఈ టోర్నమెంట్‌లో విశాఖపట్టణం విజయవాడ గుంటూరు రాజమండ్రి కర్నూలు, నంద్యాల జిల్లాల వాలీబాల్ జట్లు పాల్గొంటాయన్నారు. క్రీడలకు, క్రీడాకారులకు అన్ని విధాల సహకరిస్తున్న శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ.బుడ్డా రాజశేఖర్ రెడ్డి కృషి గర్వించదగ్గ విషయమన్నారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే జట్లకు మొదటి బహుమతి రూ.12వేలు రెండవ బహుమతి రూ.7వేలు మూడవ బహుమతి రూ.5వేలు ఇవ్వనునట్లు తెలిపారు. వీటితో పాటు క్రీడాకారులకు బోజన వసతి కల్పించనున్నారు. విజయవాడకు చెందిన జనంలో మనం స్వచ్ఛంద సేవ సంస్థ చైర్మన్ పొదిగింటి నాగరాజు ఈ టోర్నమెంట్‌కి బహుమతుల నగదు, బోజన వసతి సౌకర్యాన్ని అందించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా,ఖోఖో శిక్షకులు మెహబూబ్,క్రీడాకారులు పాల్గొన్నారు.

హక్కులను కాపాడుకుందాం : ప్రజా సంఘాలు

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: అంబేద్కర్ సాధించిన హక్కులను కాపాడుకుందాం అని పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు కరీం భాషా ,సీపీఎం జిల్లా నాయకులు సుధాకర్‌లు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. శనివారం పట్టణంలోని జమ్మలమడుగు సర్కిల్ నందు బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కత్తి ఓబులేసు,ప్రజా సంఘం నాయకులు రాములమ్మ రంగమ్మ, ఓవయ్య, దిబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో రెడ్ క్రాస్‌ను బలోపేతం చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లాలో రెడ్ క్రాస్‌ను బలోపేతం చేయాలని రెడ్ క్రాస్ జిల్లా ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా అన్నారు. శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రెడ్ క్రాస్ నూతన జిల్లా కమిటీ సమావేశం కేసి కెనాల్ కాంపౌండ్‌లోని రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నందు జరిగింది. కలెక్టర్ వివిధ అంశాలపై కమిటీ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని ప్రతి పాఠశాలలో జూనియర్ రెడ్ క్రాస్, ప్రతి కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ బృందాలను ఏర్పాటు చేసి దాదాపు లక్ష మందికి పైగా విద్యార్థులను రెడ్ క్రాస్‌లో సభ్యులుగా చేర్చాలని, రక్తం కొరత రాకుండా రక్తదానంపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రక్తదాన శిబిరాలు నిర్వహించాలని తెలిపారు.భవిష్యత్తులో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విపత్కర పరిస్థితులలో అత్యవసర పరిస్థితుల్లో ఆదుకునేలా రెడ్ క్రాస్ సైన్యాన్ని తయారు చేయాలని, వైద్యుల సహాయంతో చెంచులకు వివిధ వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, రెడ్ క్రాస్ సభ్యత్వాలు పెంచాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సమావేశంలో చైర్మన్ దస్తగిరి పర్ల, వైస్ చైర్మన్ డాక్టర్ మమతారెడ్డి, కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ నిషితారెడ్డి, డాక్టర్ అరుణకుమారి, ఉస్మాన్ భాషా, తెలకపల్లి రాధాకృష్ణ, పెరుసోముల నరసింహమూర్తి, యాకూబ్ పాల్గొన్నారు.

పౌరుషానికి ప్రతీక వృషభ రాజములు : మంత్రి బీసీ

విశాలాంధ్ర - సంజామల : పౌరుషానికి ప్రతీక వృషభరాజములని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఆలుకొండ క్రాస్ రోడ్డు వద్ద వెలిసిన కాశిరెడ్డి నాయన ఆరోధనోత్సవాల్లో భాగంగా ఒంగోలు జాతి వృషభరాజములు రాష్ట్రస్థాయి బల ప్రదర్శన పోటీలను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మరుగున పడిపోతున్న సాంప్రదాయ క్రీడలైన ఎద్దుల పోటీలను ఇంత భారీ స్థాయిలో నిర్వహించడం సంతోషకర విషయం అన్నారు. ఈ పోటీలను తిలకించి దానికి విచ్చేసిన భక్తులకు పోటీదారులకు అందరికి భోజన సదుపాయం కీ.శే.మూసాని నారాయణ రెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారులు మూసాని చెన్నకేశవ రెడ్డి, మూసాని చంద్రశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసారు. పశు ప్రదర్శన కోర్టు పర్యవేక్షకులు మంచాల మద్దిలేటీ, తరిగోపుల వెంకట రామిరెడ్డి, బోరెడ్డి ఓబుల్ రెడ్డి, పి.మధు సూదన్ నిర్వహించరు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు ముక్కామల్ల టీడీపీ నాయకులు పసుర్ల మునిరెడ్డి, పెరుగు శ్రీనివాసులు, కర్నాటి దస్తగిరి రెడ్డి, బండి జనార్దన్ రెడ్డి, సురేష్ ఆచారి, గారిగే సుబ్బారాయుడు, దాసి మారుతి రెడ్డి, పసుల ఈశ్వర్ రెడ్డి, మంచ చిన్న సుబ్బయ్య, యర్రం శెట్టి శివయ్య పాల్గొన్నారు.

కుల నిర్మూలన కోసం ఎంతో కృషి

విశాలాంధ్ర - డోన్ రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా డోన్‌లోని ఎస్టీయూ ప్రాంతీయ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు రామమోహన్ అధ్యక్షతన ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘసంస్కర్త అంబేద్కర్ అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారు అని రాష్ట్ర కౌన్సిలర్ రమణ పేర్కొన్నారు. చదువుకోవడానికి ఆర్థిక స్తోమత లేక బరోడా మహారాజు ఇచ్చిన వేతనంతో చదివి ఉత్తీర్ణత సాధించారు. అని రాష్ట్ర నాయకులు ఇక్బాల్ అన్నారు. స్త్రీల హక్కుల కోసం ఎంతో కృషి చేశారని దేవేంద్రప్ప పేర్కొన్నారు. ఈ సమావేశంలో మౌలాలి, మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్, ఆర్థిక కార్యదర్శి రామదాసు, భాస్కర్, నారాయణ, రంగనాథ్, మునీంద్ర, ముబారక్ హుసేన్, శివ రామయ్య,రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ పనులను తనిఖీ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: పట్టణంలోని పిఎంఎవై 1.0 పథకంలో మంజూరై వివిధ నిర్మాణ దశలలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు అదనపు ఆర్థిక సహాయం జమ అయినా సందర్భంగా లబ్దిదారులకు జిల్లా గృహనిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ హరిగోపాల్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, ఎ.ఇ ఉమా మహేశ్వర రెడ్డి మార్చి 2026 నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు తెలిపారు. పీఎంఏవై - 2.0లో మంజూరు అయిన నిర్మాణములో ఉన్న పలు గృహములను తనిఖీ చేసి వార్డు అమినీటిస్ సేక్రటరీలకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అమినిటీస్ సెక్రటరీ, వర్క్ ఇన్స్పెక్టర్లు రామక ృష్ణ, సుబ్బలక్ష్మమ్మ పాల్గొన్నారు.

అంబేద్కర్ వల్లే రాజకీయంగా రానిస్తున్నాం

విశాలాంధ్ర - వెలుగోడు: స్థానిక వెలుగోడు జడ్‌పిహెచ్‌ఎస్ హైస్కూల్ నందు బహుజన స్టూడెంటు అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పాలుట్ల రమణ, జిల్లా అధ్యక్షులు డి.పెద్ద స్వామి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దళితుల అభ్యున్నతి కోసం దళితుల రాజకీయ ఎదుగుదల కోసం అనేక చట్టాలను ఆర్టికల్స్ భారత రాజ్యాంగ మందు రూపొందించి విచ్చిన్న జాతుల అభివృద్ధి ధ్యేయంగా కృషి చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ టీచర్ రామకృష్ణ, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. వెలుగోడు గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల జైపాల్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదురుగా అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి వర్ధంతి నిర్వహించడం జరిగింది. ఎంఆర్ పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వాదం నాగశేషులు, ఎస్‌డిపిఐ నాయకులు బెగ్, వైసీపీ నాయకులు షంషేర్ ఎంపీటీసీ రాజేష్, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు. ఎస్‌డిపిఐ ఆధ్వర్యంలో స్థానిక వెలుగోడు పట్టణంలోని అంబేద్కర్ వర్ధంతి, యాంటీ ఫాసిస్టుడే కార్యక్రమం నిర్వహించబడింది. సమానత్వం-న్యాయం సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ విలువలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. బాబ్రీ మసీదు కూల్చివేతను రాజ్యాంగ విరుద్ధ చర్యగా ఖండిస్తూ, నిజమైన న్యాయం జరగాల్సిందే అని పేర్కొన్నారు.

నేడు ముత్యాలపాడులో క్రీడా పోటీలు

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో గల ప్రసిద్ధమైన ఎస్పీజి చర్చి 133వ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 7వ తేదిన ఉదయం 10.00 గంటలకు వాలీబాల్, సాయంత్రం 7.00 గంటలకు షటిల్ పోటీలను నిర్వహించనున్నట్లు కన్వీనర్ ఎం. డేవిడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెవ.జి.వి. చంద్రశేఖర్, ఆళ్ళగడ్డ రూరల్ సిఐడి మురళీధర్‌రెడ్డి, చాగలమర్రి ఎస్ఐ సురేష్లు హజరు కానున్నట్లు ఆయన తెలిపారు. వాలీబాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.30వేల నగదు బహుమతిని దాతలు విక్టర్ దేవదానం(బిఎస్‌ఎఫ్), బేతం ఓబన్న ఎస్ఐ వల్లూరు, ఎస్ఐలు ఇయన్ జె కెనడి. వీర ప్రతాప్ల ద్వితీయ స్థానంలో నిలిచిన జట్లకు రూ.15వేల నగదు బహుమతిని దాతలు కడపకు చెందిన ఎం.శేఖరయ్య, జి.ఐజయ్య, దండు షంతోష్ కుమార్లు అందజేస్తు న్నారన్నారు. షటిల్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.5వేలు, ద్వితీయ బహుమతి రూ.3వేలు, తృతీయ బహుమతి రూ.2వేల నగదును ఎసిపిజి చర్చి కమిటి వారు అందజేస్తారని తెలిపారు. వాలీబాల్ అడే జట్టుకు ఎంట్రీ ఫీజు రూ.1వెయ్యి, షటిల్‌కు పాల్గొనే జట్టుకు రూ.200లు ఎంట్రీ ఫీజు చెల్లించాలన్నారు.ఈ పోటీల్లో పాల్గొనే జట్ల సభ్యులకు భోజన ఏర్పాట్లు చేసామన్నారు. వాలీబాల్ బాల్ జట్టు వారే తెచ్చుకోవాలని ఆయన సూచించారు.

రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేయాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : రాజ్యాంగాన్ని పాలించే పాలకులు సక్రమంగా అమలు చేయాలని మాల మహానాడు నియోజవర్గ అధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా మిడుతూరు రోడ్డులోని ఆయన విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పివి రావు మాల మహానాడు నాయకులు ఉపాధ్యక్షులు బండారి శ్రీనివాసులు,పెరుమాళ్ళమధు, చెరుకు నడిపెన్న సగినేల భక్షాలు, తదితరులు పాల్గొన్నారు.

పగిలిన పైపులకు మరమ్మత్తులు

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : మండల కేంద్రలోని పోలీస్ స్టేషన్ సమీపంలో మెయిన్ రోడ్‌లోని రామాలయం గుడి దగ్గర సీసీ రోడ్డు కింద పైపులు పగిలిపోవడంతో శనివారం గ్రామ సర్పంచ్ మేకల ఓబులేసు పగిలిపోయిన పైపులకు మరమ్మత్తు చేయించి కుళాయిలకు నీళ్ల అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీసీ రోడ్లమీద భారీ వాహనాలు తిరుగుతుండడంతో వారానికి ఒకరోజు ఏదో ఒక చోట పగిలిపోతున్నాడంతో గ్రామంలో నీటి కొరత ఏర్పడుతుందని దీనివల్ల కుళాయిలకు నీళ్ల రాకపోవడంతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన రిపేర్లు చేయించి నీరు వదులుతున్నామని ఆయన అన్నారు. దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు.

సమయ పాలన పాటించాలి : ఎంపీడీవో

విశాలాంధ్ర- కొత్తపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న సచివాలయంలలో పనిచేస్తున్న అధికారులు సమయావేళలు పాటించాలని ఎంపీడీవో మేరీ తెలిపారు. శనివారం మండలంలోని కొక్కెరంచ గ్రామంలో ఉన్న సచివాలయంను తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి అధికారి సమయ వేళలు పాటించి ఉద్యోగం చేయాలి. వచ్చాం వెళ్ళాం అనకుండా పకడ్బందీగా విధులు నిర్వహించాలి అన్నారు. ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న సర్వేలను తనిఖీ చేయడం జరిగింది అన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా సర్వే చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిప్యూటీ ఎంపీడీవో సుబ్బారావు కెపిఆర్‌శర్మ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బరగొడ్ల హుస్సేన్ భాష అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాసాహెబ్ అంబేద్కర్ మన భారతదేశంలో రాజ్యాంగం తెచ్చి ఎంతో మేలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంసుల్ హక్, డాక్టర్ వెస్లీ, సాదిక్, రఫీ, భాష, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని జగనన్న కాలనీలో అనంతపురం జిల్లకు చెందిన వ్యక్తి శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల మేరకు అనంతపురం జిల్లా యాడికి మండలం నగురూరు చెందిన శరత్ కుమార్ (25) జగనన్న కాలనీలో విషపు సెనగ మాత్రలు మింగి ఆత్మహత్య చేసుకున్నాడు. శరత్ కుమార్ తన గ్రామం నుండి జగనన్న కాలనీలోని తన స్నేహితుని రూముకు శుక్రవారం రాత్రి వచ్చాడు. శనివారం ఉదయం స్నేహితుడు రూమ్ నుండి బయటికి వెళ్లిపోయిన తరువాత శరత్ కుమార్ విషపు సెనగ మాత్రలు నీళ్లలో కలుపుకొని తాగాడు. స్నేహితునికి ఫోను ద్వారా తాను సెనగ మాత్రలు మింగినట్లు తెలియజేశాడు. స్నేహితుడు రూమ్ కొచ్చి చికిత్స నిమిత్తం శరత్ కుమార్‌ను అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అక్కడ కోలుకోలేక మృతి చెందాడు. ఇటీవలే శరత్ కుమార్‌కు కర్నాటకలోని బళ్లారికి చెందిన ఓయువతితో వివాహమైంది.

సహకార సంఘ ఉద్యోగులు నిరసన

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని కేడీసీసీ బ్యాంక్ ఎదురుగా సహకార సంఘం ఉద్యోగులు శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ సహకార సంఘ ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. సహకార సంఘ యూనియన్ నేత శిరివెళ్ల మండలం బోయలకుంట్ల గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ సీఈవో కాణాల దస్తగిరి అధ్యక్షతన పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక కేడీసీసీ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీఈవో కాణాల దస్తగిరి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి 2019లో విడుదల చేసిన 36 జీవోను తక్షణమే అమలుపరిచి సహకార సంఘ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత న్యాయ బద్ధమైన డిమాండ్ల సాధన కల్పించాలని జీతభత్యాలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల సొసైటీ సీఈవో మహబూబ్ యాలూరు, సొసైటీ సీఈవో అన్వర్, చిన్న కంబలూరు ,రుద్రవరం ,ఆలమూరు, గోస్పాడు, అక్తర్ ,హుస్సేన్ ,భాస్కర్, జనార్దన్, తదితర సొసైటీ సీఈవోలు సహకార సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శనివారం నంద్యాలలోని క్యాంప్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఆరోగ్యం, ఉపాధి, రక్షణ, నివాసం, భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీదేవి, నాగార్జున, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రంగ ప్రసాద్, డైరెక్టర్ సుమలత, తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ఆరోపణలు చేయడం తగదు : సీపీఐ

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : నంద్యాలలో ఎర్రజెండా నాయకులు చందాల పేరుతో వ్యాపారులను వేధిస్తున్నారని అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటని సీపీఐ ఆత్మకూరు తాలూకా కార్యదర్శి టీ.ప్రతాప్ హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్న ఎర్రజెండా నాయకులపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని తెలిపారు. పబ్బాతి వేణుగోపాల్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చందాలు డిమాండ్ చేస్తున్నారని లేనిపోని ఆరోపణలు చేస్తూ ఎర్రజెండా నాయకులను అవమాన పరచడం సబబు కాదని ఆయన సూచించారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-అవుకు: మండలంలోని మెట్టుపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. బనగానపల్లె నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోపాజి సత్యమన్న, సిపిఐ అవుకు అధ్యక్షులు నాగాంజనేయులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోడూరు వెంకటేశ్వర్లు, జినుగు కృష్ణ, సీపీఐ సహాయ కార్యదర్శి అందే రమేష్, వెంకటరమణ,మధు, సోను,చైతన్య శెట్టి,కంబగిరి ఆటో యూనియన్ నాయకులు చంద్ర నాయక్, రమణ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

మద్దతు ధర తగ్గకుండా ట్రేడర్లు కొనుగోలు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: కేంద్ర ప్రభుత్వం మొక్క జొన్నకు ప్రకటించిన కనీస మద్దతు ధరకు తగ్గకుండా, ట్రేడర్లు మొక్కజొన్నను కొనుగోలు చేసి, రైతులు నష్ట పోకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో వివిధ పంట లకు మార్కెటింగ్ చేసే అంశంపై జిల్లా కలెక్టర్ ట్రేడర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ మొక్కజొన్నకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ.2,400 కనీస మద్దతు ధరను నిర్ణయిం చిందని తెలిపారు. రైతులు పండించిన మొక్క జొన్నను ఈ ధరకు తగ్గకుండా కొనుగోలు చేయాలని ట్రేడర్లను ఆదేశిం చారు. రైతులకు ఎలాంటి నష్టం కలగ కుండా చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ, మార్కెటింగ్ అధికారులు ఈ అంశంలో పర్య వేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు లకు తూకాల్లో మోసాలు జరగకుండా యం త్రాలను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశిం చారు. ఇటీవల నిర్వహించిన తనిఖీల్లో తూకాల యంత్రాలలో లోపాలు గమనించి సంబంధిత వారికి జరిమానాలు విధిం చామన్నారు. అనం తరం ట్రేడర్లు మాట్లాడుతూ రైతులకు నష్టం రాకుండా కనీస మద్దతు ధరకు అనుగుణంగా కొనుగోలు చేస్తామని వెల్లడిం చారు. నగరంలోని లారీ అసోసియేషన్ రవాణా ధరలను అధికంగా నిర్ణయించడంతో తమకు ఇబ్బందులు ఎదురవు తున్నాయని, సమస్యను పరిష్కరించేందుకు కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని ట్రేడర్లు కోరగా, దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. సమా వేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా వ్యవ సాయ అధికారి వరలక్ష్మి, ఎల్‌డీఎం రామచంద్ర రావు, ఉద్యాన శాఖ అధికారి రాజ కృష్ణా రెడ్డి, మార్కెటింగ్ ఏడీ నారాయణ మూర్తి, మార్కెట్ యార్డ్ సెక్రటరీ జయలక్ష్మి పాల్గొన్నారు.

హోంగార్డుల విధులు, సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో శనివారం 63వ హోంగార్డుల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. సాయుధ హోంగార్డుల ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి ప్లటూన్లను పరిశీలించారు. ఈ సంధ ర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పోలీసులతో సమానంగా హోంగార్డులు సేవలు అంది స్తుండటం అభినందనీయమన్నారు. 1963లో ఆవిర్భ వించిన హోంగార్డు వ్యవస్థ పోలీసుశాఖలో కీలకంగా మారిందన్నారు. పోలీసులతో సమానంగా శాంతిభద్రతల పరిరక్షణలో విధులు నిర్వహిస్తున్నా రన్నారు. అన్ని విభాగాలు, బందోబస్తు విధులలో బాగా పని చేస్తున్నా రన్నారు. సాధారణ డ్యూటీలు మొదలుకొని, క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పని చేస్తు న్నారన్నారు. పారదర్శకంగా, నిజాయితీగా పని చేయాల న్నారు. క్రమ శిక్ష ణతో మెలు గుతూ పోలీసు ప్రతి ష్టను పెంచేలా విధులు నిర్వర్తిం చాలన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే క్రమంలో అంకితభావంతో పని చేయాల న్నారు. పోలీసు సిబ్బందితో సమానంగానే హోంగార్డుల సంక్షేమానికి చర్యలు తీసుకుం టున్నామన్నారు. అనంతరం హోంగార్డులకు నిర్వహిం చిన స్పోర్ట్స్ మీట్‌లో గెలుపొందిన హోంగార్డు సిబ్బంది విజేతలకు జిల్లా ఎస్పీ బహుమతులు ప్రధానం చేశారు. పదవీ విరమణ పొందిన నలుగురు హోంగార్డులను జిల్లా ఎస్పీ శాలువ, పూలమాలతో సన్మానించారు. ఒక్కొక్కరికి రూ.2 లక్షల కాంట్రిబ్యూషన్ ఫండ్ చెక్కు లను అందజేశారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్, కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, మహిళా పీఎస్ డీఎస్పీ ఉపేంద్ర బాబు, హోమ్ గార్డ్ డీఎస్పీ ప్రసాద్, పోలీసు వేల్ఫేర్ హాస్పిటల్ డాక్టర్ స్రవంతి, సీఐలు మధుసుధన్ రావు, చంద్రబాబు నాయుడు, నాగ రాజా రావు, మన్సురుద్దీన్, ఆర్ఐలు పోతల రాజు, జావేద్, నారాయణ, ఆర్ఎస్సైలు మహే శ్వరరెడ్డి, హుస్సేన్, ప్రదీప్, కల్పన, మహాలక్ష్మి పోలీసు, హోంగార్డు సిబ్బంది ఉన్నారు.

హ్యాండ్ బాల్ విజేత కర్నూలు జట్టు

విశాలాంధ్ర - కర్నూలు : జిల్లా హ్యాండ్ బాల్ సంఘం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన 11వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల హ్యాండ్ బాల్ పోటీల విజేతగా కర్నూలు జిల్లా జట్టు నిలిచిందని పోటీల నిర్వాహక కార్యదర్శి డాక్టర్ రుద్ర రెడ్డి తెలిపారు. ఫైనల్స్‌లో వైజాగ్ జిల్లా జట్టు పై కర్నూలు జిల్లా జట్టు 19-16 గోల్స్ తేడాతో గెలుపొంది ఛాంపియన్ గా నిలిచింది. రెండవ స్థానంలో వైజాగ్ నిలువగా,మూడవ స్థానంలో వెస్ట్ గోదావరి జట్టు,ఈస్ట్ గోదావరి జిల్లా జట్లు సంయుక్తంగా నిలిచాయి. ఈ సందర్భంగా శనివారం స్టేడియంలో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి జిల్లా క్రీడల ఇంఛార్జి అభివృద్ధి అధికారి భూపతిరావు, జిల్లా ఒలంపిక్ సంఘం సీఈవో విజయకుమార్, ఒలింపిక్ కార్యనిర్వహిన కార్యదర్శి సునిల్ కుమార్, అంతర్జాతీయ హ్యాండ్ బాల్ క్రీడాకారుడు వెంకటేష్, సీనియర్ క్రీడాకారుడు ఫణీంద్రలు హాజరై బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 15-20 నుంచి కోల్కత్తా వేదికగా జరగబోయే 54వ జాతీయ స్థాయి సీనియర్ పురుషుల హ్యాండ్ బాల్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారులు పాల్గొని, విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు ప్రభాకర్, రావూఫ్, దుర్గా ప్రసాద్, పోటీల పరిశీలకులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళల అభ్యున్నతి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - చిప్పగిరి: పొదుపు మహిళల అభివృద్ధి లక్ష్యము రాష్ట్ర ప్రభుత్వం మహిళల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని, బెల్డోన సహకార పరపతి సంఘం అధ్యక్షులు కొండా రామాంజనేయులు అన్నారు. శనివారం స్థానిక బెల్డోన సొసైటీ నందు మండల వెలుగు ఏపీఎం శివయ్య ఆధ్వర్యంలో వెలుగు సిబ్బంది సొసైటీ చైర్మన్ కొండా రామాంజనేయులు మర్యాదపూర్వకముక కలిసి శాలవా పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో పొదుపు మహిళల అభివృద్ధి లక్ష్యముగా సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా బ్యాంకుల్లో పొదుపు మహిళా గ్రూపులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించినప్పుడే మరికొన్ని గ్రూపులకు అవకాశం కల్పించిన వాళ్ళవుతామన్నారు. కార్యక్రమంలో కుందనగుర్తి సర్పంచ్ పురుషోత్తం, వెలుగు ఏపీఎం శివయ్య, వెలుగు సీసీలు శ్రీనివాసులు, లక్ష్మన్న, గోవిందు, బుక్ కీపర్ పెద్దన్న పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్ వ్యాధి గురించి అవగాహన

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండల కేంద్రంలో శనివారం గోనెగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంచార చికిత్స కార్యక్రమ నోడల్ అధికారి డాక్టర్ రఘుగారు సందర్శించి న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ అనేది నల్లిని పోలిన చిన్న కీటకం, ఈ కీటకం కుడితే శరీరంపై నల్లని మచ్చ, దద్దుర్లు ఏర్పడుతాయి. వారం, పది రోజుల తరువాత జ్వరం తలనొప్పి, కండరాల నొప్పులు, జీర్ణసమస్యల రూపంలో ఇన్ఫెక్షన్ బయటపడుతుందని, సకాలంలో గుర్తించి చికిత్స చేయించకపోతే తీవ్రశ్వాస సంబంధిత సమస్యలు వస్తాయన్నారు. యాంటి బయాటిక్స్ ద్వారా చికిత్స అందించవచ్చునని, ఈ వ్యాధిపట్ల ప్రజల్లో అవగాహనా కల్పించాలని డాక్టర్‌లు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైద్యులు డాక్టర్ రాధా, సామజిక ఆరోగ్య అధికారి మేరీ గోల్డ్, ఆరోగ్య విస్తరణ అధికారి హనుమంతు, పర్యవేక్షకులు వేణు గోపాల్, ఖలీల్, పాల్గొన్నారు.

8వ తేదీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విశాలాంధ్ర - కర్నూలు : ఈ నెల 8వ తేదీ కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100కు ఫోన్ చేసి, తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

మాదిగ ప్రొఫెసర్లకు పదోన్నతి కల్పించాలి

విశాలాంధ్ర - కల్లూరు : రాయలసీమ యూనివర్సిటీలో మాదిగ ప్రొఫెసర్లకు విషయాల్లో ప్రొమోషన్స్, అదనపు బాధ్యతలు ఇవ్వడంలో మాదిగ ప్రొఫెసర్లకు ప్రాధాన్యం కల్పించాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య వైస్ ఛాన్సలర్‌కి విన్నవించారు. అర్హత లేని ఇతర సామాజిక వర్గాల ప్రొఫెసర్లకు అదనపు బాధ్యతలు ఇచ్చి వారిని గౌరవించి, అర్హతలు కలిగిన మాదిగ ఆచార్యులకు అన్యాయం చేయడం చాలా బాధాకరం అని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా ఇంచార్జీ డా.నాయకంటి మద్దయ్య మాదిగ, జీసీ సుబ్బరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంలో న్యాయం జరిగేంతవరకు అవసరమైతే మంత్రి ముఖ్యమంత్రి వరకు అలా ఎంత దూరమైనా వెళ్లి పరిష్కరించేంతవరకు పోరాడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పసుపల శ్రీరాములు, ట్రెజరర్ అడ్డాకుల సురేష్, జయరాజు, దినకర్ పాల్గొన్నారు.

పత్తి రైతు సమస్యల పరిష్కారానికి సీపీఐ పిలుపు

విశాలాంధ్ర - ఆలూరు: జిల్లాలో విస్తరణ ప్రాంతంలోని పత్తి రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని సీపీఐ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆర్ అండ్ బీ అతిథి గృహంలో కరపత్రాలు విడుదల చేస్తూ అనంతరం సీపీఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి రంగన్న మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులు తీవ్రమైన నష్టాలను ఎదుర్కొంటున్నప్పటికీ, ప్రభుత్వం ప్రకటించిన పత్తి కొనుగోలు ధర ఎక్కడా కూడా రైతులకు పూర్తి మద్దతు ధర కలిగించడం లేదన్నారు. అత్యధిక వర్షాల కారణంగా వేలాది ఎకరాల్లో పత్తి పంటలు నష్టపోయాయని, రైతులు పూర్తిగా ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సీపీఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ హాజరవుతున్నారని తెలిపారు. రైతులందరూ, ప్రతినిధులు ఈ నిర్బంధ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిద్దేశ్వర కాలనీ శాఖ కార్యదర్శి సిద్దిలింగ, రైతు సంఘం తాలూకా అధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, ఉలింగాప్ప, మాబు, శ్రీనివాసులు, శ్రీరాములు, రామాంజనేయులు పాల్గొన్నారు.

విలేజ్ హెల్త్ క్లినిక్ భవనానికి నిధులు మంజూరు

విశాలాంధ్ర - హొళగుంద: హొళగుంద, చిన్నహేట, ఎల్లార్తి గ్రామాలకు కొత్తగా విలేజ్ హెల్త్ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని మండల ఏఈ యమునప్ప తెలిపారు. ఒక్కొక్క భవన నిర్మాణానికి రూ.36 లక్షలు మంజూరయ్యాయన్నారు. విలేజ్ హెల్త్ కొత్త భవనాల నిర్మాణం కోసం స్థలాన్ని చూస్తున్నామని స్థలం దొరికితే వెంటనే నిర్మాణ పనులు ప్రారంభిస్తామని అన్నారు. కొత్త భవనాలు నిర్వహిస్తే గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య చికిత్స సకాలంలో అందుతుందని అన్నారు.

క్రీడలు ఏకాగ్రతను పెంచుతాయి

విశాలాంధ్ర - కల్లూరు : క్రీడలు చదువుతో ఏకాగ్రతను సమస్యలను పరిష్కరించే జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయని ఏజీఎం రమేష్ కుమార్ సూచించారు. స్థానిక ఏలుకూరు బంగ్లాలోని నారాయణ పాఠశాల ఆవరణలో జిల్లాస్థాయి నారాయణ ప్రీమియర్ లీగ్ (ఎన్‌పీఎల్) పోటీలు శనివారం జరిగాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ అండ్ డీ పవన్, ఏజీఎం రమేష్ కుమార్ హాజరై క్రీడాకారుల ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమకు నచ్చిన క్రీడను ఎంపిక చేసుకుని సాధన చేయాలని, ఆటైనా, వ్యాయామమైనా దినచర్యలో భాగంగా నారాయణ యాజమాన్యం క్రీడలకు ప్రాముఖ్యత ఇస్తుందన్నారు. గత రెండు రోజులుగా జరుగుతున్న క్రీడా పోటీలకు గెలుపొందిన క్రీడాకారులకు మెమొంటో, ధ్రువపత్రాలు అతిథులు అంద జేశారు. క్లస్టర్ ప్రిన్సిపల్స్ అన్వర్ బాష, రామాంజ నేయులు శ్రీనివాసరెడ్డి, ఆర్ఎస్‌టీ ప్రకాష్, హైస్కూల్ కోఆర్డినేటర్ భాగ్యలక్ష్మి, శ్రీహరి పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర - కల్లూరు: జి.పుల్లారెడ్డి డెంటల్ కాలేజీ యాజమాన్యం ఆధ్వర్యంలో నూతన విద్యార్థులతో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, హాజరై, మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ర్యాగింగ్ నిరోధంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ర్యాగింగ్ దుష్ప్రభావాల గురించి, విద్యా సంస్థలలో ర్యాగింగ్ నిషేధానికి సంబంధించిన శిక్షాపరమైన నిబంధనలు గురించి వివరించారు. ర్యాగింగ్‌కు పాల్పడిన వ్యక్తుల పై భారతీయ శిక్షాస్మృతిలోని సంబంధిత సెక్షన్ల ప్రకారం వారికి జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించబడతాయని తెలిపారు. నేరం తీవ్రతను బట్టి శిక్ష పరిమాణం మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జి.పుల్లారెడ్డి డెంటల్ కాలేజీ సెక్రటరీ సుబ్బారెడ్డి, మేనేజింగ్ ట్రస్టీ రాఘవరెడ్డి, ట్రస్టీ ఏకంభర రెడ్డి, డైరెక్టర్ వై.మురళీధర రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ నాగలక్ష్మి రెడ్డి, డెంటల్ డాక్టర్ పావని, కాలేజీ లెక్చరర్స్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బృందావన ప్రతిష్ట భక్తులకు శుభపరిణామం

విశాలాంధ్ర - సి.బెళగల్ : మండల పరిధిలోని కొత్తకోట గ్రామంలో గురు రాఘవేంద్ర స్వామి ఆలయ పునఃప్రారంభం, శిలా మండపం మూల మృతిక బృందావన ప్రతిష్ట కొత్తకోట గ్రామానికే కాకుండా చుట్టూ ప్రక్కల ప్రాంతాల భక్తులకు, ప్రజలకు శుభపరిణామమని మంత్రాలయం పీఠాధిపతులు సుబుదేంద్ర తీర్థులు అభివర్ణించారు. శనివారం ఆలయ పునఃనిర్మాణం, ప్రతిష్ఠాపనకు పీఠాధిపతులు అంకురార్పణకు ఆయన అతిథిగా హాజరు పునఃనిర్మాణం చేపట్టిన ఈ ఆలయ పూర్వపు పూజారి తులసి దాస్ వంశస్తులు లక్ష్మణ దాసు కుటుంబీకులు, భక్తుల సమక్షంలో ప్రతిష్టపాన కార్యక్రమం నిర్వహించారు. ఈ మహోత్సవంలో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు, గ్రామ పెద్దలు రాజశేఖర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పని చేయండి

విశాలాంధ్ర - కోడుమూరు: వంద రోజుల యాక్షన్ ప్లాన్‌తో పది ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలని జిల్లా విద్యాధికారి శ్యాముల్ పాల్ విద్యార్థులు, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ ఏడాది పది ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రథమ స్థానం సాధించాలని ఆయన ఆకాంక్షించారు. శనివారం సాయంత్రం పట్టణంలోని జీవీఆర్ జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలను డీఈవో శ్యాముల్‌పాల్ ఆకస్మికంగా సందర్శించారు. పదో తరగతి వంద రోజుల ప్రత్యేక ప్రణాళిక ప్రారంభమైన నేపథ్యంలో డీఈఓ కోడుమూరులోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాన్ని, పఠనశక్తిని ప్రత్యక్షంగా పరిశీలించారు. డీఈవో మాట్లాడుతూ రాబోయే పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా పెట్టుకొని వంద రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు.ప్రతి రోజూ సబ్జెక్టు వారీగా ప్రత్యేక తరగతులు, బోధించిన పాఠ్యాంశాలపై రోజువారీ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అనిత కుమారి, ఎల్లారెడ్డి, సోమశేఖర్, ఆదాం షఫీ, ఫిజికల్ డైరెక్టర్ కిషోర్, సురేంద్ర నాయుడు, సిబ్బంది కృష్ణ మోహన్, కుమార్ నాయుడు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించండి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కర్నూలును స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో కర్నూలు స్మార్ట్ సిటీ అంశంపై మున్సిపల్ కమిషనర్, సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించుకుని కర్నూలును స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నిరంతర తాగు నీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్, పార్కులు, ఔటర్ రింగ్ రోడ్, ఫ్లై ఓవర్లు, రవాణా వ్యవస్థ, తదితర మౌలిక సదుపాయాలను ప్రణాళికలో చేర్చాలన్నారు. వీటిని ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ పథకాలైన జల శక్తి, అమృత్, పీఎం గతి శక్తి, స్వచ్ఛ భారత్ మిషన్, స్వదేశీ దర్శన్, నేషనల్ గ్రీన్ ఎయిర్ తదితర పథకాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అందుకనుగుణంగా డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌లు తయారు చేసి, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించి నిధులు విడుదల అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా నిరంతర తాగు నీటి సరఫరా, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం ఏర్పాటుకు అత్యంత ప్రాముఖ్యతను ఇవ్వాలన్నారు. తుంగభద్ర, హంద్రీ నది, కేసీ కెనాల్‌లను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు ఉండాలన్నారు. కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, ఇన్చార్జి సిటీ ప్లానర్ వెంకట రమణ, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, డీఈలు గిరిరాజ్ పవన్, కుమార్ రెడ్డి, శ్రీనివాసన్, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

విశాలాంధ్ర -పత్తికొండ: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.గురుదాస్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవుల శేఖర్ అన్నారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలను పత్తికొండలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సీపీఐ, డీహెచ్‌పీఎస్ నాయకులు పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. పి.రామచంద్రయ్య మాట్లాడుతూ బీజేపీ పాలనలో దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాలపై దాడులకు పాల్పడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చి వేసేందుకు కుట్రలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ ప్రభుత్వం విలువైన వనరులు అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే పనిలో భాగంగా మావోయిస్టు అగ్ర నేత హిడ్మా, అతని భార్య రాజక్క తోపాటు మరి కొంతమంది మావోయిస్టులు గిరి పుత్రులను నిర్దాక్షణంగా కాల్పులు జరిపి పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు రంగన్న, రామాంజనేయులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.రాజా సాహెబ్, మండల కార్యదర్శి యు.కారుమంచి, జిల్లా సమితి సభ్యులు కారన్న, పెద్ద ఈరన్న, నెట్టి కంటయ్య, ప్రజా సంఘాల నాయకులు వెంకటరామిరెడ్డి, జొహరాపురం కాశి, సిద్ధ లింగప్ప, రాజప్ప, పరశురాముడు, మహిళా సమాఖ్య నాయకురాలు రామాంజనమ్మ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఫలించిన పోరాటం

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్: మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు కల్పించాలని ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు ఫలించాయి. గత నెల రోజుల నుండి చేసిన పోరాటాల ఫలితంగా 13 మంది కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పిస్తూ మునిసిపల్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పోరాటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పోరాటంలో సహకరించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఇంచార్జీ మంత్రి నిమ్మల రామానాయుడు, నియోజకవర్గ ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డికి, ఏపీయూడబ్ల్యూజే విలేకరుల సంఘం నాయకులకు, రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాలకు, విద్యార్థి యువజన సంఘాల నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేశ్, తిమ్మగురుడు, పట్టణ కార్యదర్శి విజయేంద్ర, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న, సీపీఐ (ఎమ్మెల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రాజు, కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యల పరిష్కారం కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన

విశాలాంధ్ర -చిప్పగిరి: సహకార సంఘం నందు దీర్ఘకాలిక సమస్యలను పరిష్కారం కోరుతూ నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు బెల్డోన సహకార పరపతి సంఘం సీఈవో హరికృష్ణ తెలిపారు. శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్య వేదిక ఆదేశాల మేరకు దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలంటూ నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో సహకార సంఘం ఉద్యోగులకు పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలన్నారు. 2019లో సహకార సంఘాల ఉద్యోగాల్లో చేరిన ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, రూ.5 లక్షలకు తగ్గకుండా ఆరోగ్య భీమా కల్పించాలన్నారు. వీటితోపాటు వివిధ డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ముక్కన్న, గౌరమ్మ, ఓబుళపతి పాల్గొన్నారు.

ఉల్లి రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర - పత్తికొండ: ఉల్లి రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.రాజా సాహెబ్ డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ, ఏపీ రైతు సంఘం ప్రతినిధి బృందం ఆర్డీవో భరత్ నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఉల్లి పంట సాగు చేసిన రైతులు మద్దతు ధర లభించకపోవడంతో తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. ఉల్లి రైతులకు ఎకరాకు రూ.80 వేల ఇవ్వాలని, ప్రభుత్వం ఉల్లి పంటను క్వింటానికి రూ.1200 ప్రకారం కొనుగోలు చేయడం జరిగిందని, కొనుగోలు చేసిన డబ్బులను తక్షణమే ఉల్లి రైతుల ఖాతాలలో జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యు. కారుమంచి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు కారన్న, మండల కార్యదర్శి సిద్ధ లింగప్ప, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెద్ద ఈరన్న, నెట్టికంటయ్య, నాయకులు వెంకట్రామిరెడ్డి, కాశి, రాజప్ప తదితరులు పాల్గొన్నారు.

శత జయంతి ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్: సీపీఐ వందేళ్ల ముగింపు ఉత్సవాలను ఖమ్మంలో జనవరి 18 నిర్వహించడం జరుగుతుందని, ఈ ముగింపు ఉత్సవాలకు జిల్లా నుండి పెద్ద ఎత్తున తరలి రావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పార్టీ శ్రేణుకు పిలుపునిచ్చారు. శనివారం సీపీఐ కార్యాలయంలో నియోజకవర్గ సమితి సమావేశాన్ని నందవరం మండల సీపీఐ కార్యదర్శి గిడ్డయ్య అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బి.గిడ్డయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26 తేదీన కాన్పూర్‌లో ఏర్పడి దేశ స్వాతంత్ర పోరాటంలో అగ్ర భాగానగా నిలవడం జరిగిందన్నారు. సీపీఐ పోరాటాల ఫలితంగా బ్యాంకులు జాతీయకరణ రాజముద్రల నాణ్యాలు రద్దు, తెలంగాణ సాయుధ పోరాటంలో ఐదు లక్షల ఎకరాల భూమిని పేదలకు పెంచడం, ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించడంలో కమ్యూనిస్టు పార్టీ కృషి ఎలా లేనిదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన గౌడ్, జి.రంగన్న, సిపిఐ జిల్లా సమితి సభ్యులు సోమేశ్వర్ రెడ్డి, మద్దిలేటి నాయుడు, మండల కార్యదర్శి రాజీవ్, గోనిగండ్ల మండల కార్యదర్శి శ్రీరాములు, పార్టీ సీనియర్ కామ్రేడ్స్ కేసీ జబ్బర్, బజారి, నాగప్ప, పార్టీ నాయకులు నరసింహులు మల్లికార్జున గౌడ్, ఖాజా ఇస్మాయిల్, విజేంద్ర, వీరేష్, రఫీక్, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్దతులతో సాగు చేయాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు: ప్రకృతి వ్యవసాయ పద్దతులతో పంటలు సాగు చేయాలని జిల్లా ఎన్పీఎం ఎంటీ అనిల్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో రైతు కేపీ యల్లప్ప పొలంలో వేరుశెనగ, మొక్కజొన్న, టమాటా, గోరుచిక్కుడు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలలో వచ్చే చీడపీడలను అరికట్టేందుకు రైతులు ఇష్టానుసారంగా రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులను వినియోగించకూడదని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్దతులతో పంటలు సాగు చేయడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చునని తెలిపారు.

దివ్యాంగులకు అండగా ప్రభుత్వం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పత్తికొండ: దివ్యాంగులకు అండగా ముఖ్యమంత్రి చంద్రబాబు వరాలు ప్రకటించడం పట్ల దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం పత్తికొండ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన దివ్యాంగులు నాలుగు స్తంభాల మండపం దగ్గర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగులు మాట్లాడుతూ ఈనెల 3న అమరావతిలో జరిగిన దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరై దివ్యాంగుల అభివృద్ధికి ఏడు హామీలు అమలు చేస్తామని తెలిపారు. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, స్థానిక సంస్థల ఎన్నికలలో దివ్యాంగ ప్రతినిధిని నామినేట్ చేయడం, ఆర్థిక సబ్సిడీ పునరుద్ధరణ, క్రీడా కార్యక్రమాలు, టాలెంట్ డెవలప్మెంట్, హౌసింగ్ ప్రాజెక్టులో గ్రౌండ్ ఫ్లోర్ నందు ఇల్లు కేటాయించడం, రాజధాని అమరావతిలో దివ్యాంగ భవనం ఏర్పాటు, వినికిడి లోపం ఉన్న దివ్యాంగ విద్యార్థులకు డిగ్రీ కళాశాల ఏర్పాటు వంటి హామీలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి దివ్యాంగులకు తోడు నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు.

13న అన్ని కోర్టు ప్రాంగణంలలో జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర - కల్లూరు : జిల్లా స్థాయిలో స్థానిక జిల్లా కోర్టు హాల్ నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ జి.కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, ఇన్సూరెన్స్ న్యాయవాదులు, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కర్నూలు డిపో మేనేజర్స్, బ్యాంక్, ఇన్సూరెన్స్, చిట్ ఫండ్, భూసేకరణ ఇతర సంబంధిత అధికారులతో జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో కోర్టులలో పెండింగ్ ఉన్న మోటార్ ఆక్సిడెంట్, సివిల్ కేసులను, భూ సేకరణ కేసులు, బ్యాంక్, చిట్ ఫండ్, చెక్ బౌన్స్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జాతీయ లోక్ అదాలత్‌ను డిసెంబర్ 13వ తేదిన నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో ఎక్కువ కేసులు పరిష్కరించేల ప్రత్యేక దృష్టి సారించి ఈ లోక్ అదాలత్‌ను విజయవంతం అయ్యేలా కృషి చేయాలని కోరారు. ఈ అవకాశంను కక్షిదారులు వినియోగించుకోని వారి కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్స్, ఏపీఎస్‌ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు, డిపో మేనేజర్ సుధా రాణి, ఇన్సూరెన్స్ న్యాయ వాదులు, ఇన్సూరెన్స్ అధికారులు, బ్యాంకుల లీడ్ డివిజనల్ మేనేజర్ రామచంద్ర రావు పాల్గొన్నారు.

రైతుల పక్షపాతి కూటమి ప్రభుత్వం : భార్గవ్ యాదవ్

విశాలాంధ్ర - నందవరం: అప్పటికి, ఇప్పటికీ, ఎప్పటికీ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని టిడిపి మండల ఆర్గనైజర్ సెక్రెటరీ భార్గవ్ యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ముగతి గ్రామంలో రైతులకు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఈరన్న గౌడ్ ఆదేశాల మేరకు యూరియాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులందరూ సంతోషంగా ఉన్నారని, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు అకౌంట్ లో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. పార్టీతోనే రైతుల అభివృద్ధి సాధ్యమన్నారు. అదేవిధంగా రైతులందరికీ యూరియా కొరత లేకుండా ప్రభుత్వం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమం ఏపీ ప్రశాంతి, గ్రామ అధ్యక్షులు నరసింహులు, ఫీల్డ్ అసిస్టెంట్ కడబూరి, టీడీపీ నాయకులు కొండారెడ్డి, చింతకాయల హనుమన్న, చింత కాయల హనుమన్న, మాజీ ఉప సర్పంచ్ తాయన్న, రామకృష్ణ, ధనుంజయ్, రైతులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 07, డిసెంబరు 2025

డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కి 70వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి భారత

విశాలాంధ్ర - కర్నూలు : రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 70వ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సమితి ఆధ్వర్యంలో నేడు కర్నూల్ లోని అంబేద్కర్ భవనం భవనం దగ్గర ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నీవాళ్లు అర్పించారు. డీహెచ్‌పీఎస్ జిల్లా నాయ కులు సి.కుమార్ అధ్య క్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా ఆంధ్రప్రదేశ్ దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్య దర్శి సి.మహేష్ సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ము నెప్పు మాట్లాడుతూ తరతరాలుగా అన్న గానిన వర్గాలు అనుభ వించిన అంటరానితనం అస్పృశ్యత పోవాలంటే సమాజంలో ఉన్నటువంటి అగ్రకులాలకు సమానంగా దళితులకు సామాజిక న్యాయం జరగాలని, దళితులు సమాజంలో గర్వంగా జీవించాలంటే సామాజిక న్యాయం ఆర్థిక న్యాయం రాజకీయ న్యాయం కావాలని రాజ్యాం గంలో దళితులకు ఎన్నో హక్కులను రాజ్యాంగ బద్ధంగా కల్పించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్ఎస్ఎస్ రహస్య అజెండాను అమలు చేస్తూ ఈ దేశంలో ఉన్న అత్యధిక హిందూ హిందువుల ఓట్ల కోసం మతం పేరుతో రాజకీ యం చేస్తూ హిందూ ముస్లింల మధ్య, హిందూ క్రిస్టియన్ల మధ్య మత ఘర్షణలు సృష్టించి దేశ ఐక్యతకు గొడ్డలి పెట్టు ఇలాంటి విధానాలను అను సరిస్తుందని వారు ఆవేదన చెందారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు దళితుల సంక్షేమం కోసం పాటుపడతామని ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు విడుదల చేస్తామని చెప్పిన ప్పటికీ ఆచరణలో నేటికీ సాధ్యం కాలే దని వారు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎస్టీ నగర్ శాఖ కార్య దర్శి మహేష్, రవి, మేరి కొత్త కోటల కార్యదర్శి మహేష్ తదితరులు హాజరయ్యారు.

నేడు జోనల్ స్థాయి ఇండోర్ ఆటల పోటీలు

విశాలాంధ్ర - ఆదోని : విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ప్రతి ఏడాది రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదోని జోనల్ స్థాయి ఇండోర్ ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా ఆదివారం శ్రీ మల్లికార్జున విద్యాలయ హై స్కూల్‌లో పోటీలను నిర్వహించడం జరుగుతుందని రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సైపుల్ల కార్యదర్శి, మేఘనాథ్ రెడ్డిలు తెలిపారు. శనివారం రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఇండోర్ ఆటల పోటీల్లో భాగంగా చెస్, రూబిక్ క్యూబ్, డ్రాయింగ్, హెలిక్యుషన్, క్విజ్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే ఆయా పాఠశాలల కరస్పాండెంట్లకు వివరాలు తెలపడం జరిగిందని, ఆటల పోటీల్లో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటుకోవాలన్నారు. క్రీడా పోటీలకు సంబంధించి తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, వ్యాయామ ఉపాధ్యాయులకు పూర్తి సమాచారాన్ని తెలిలపడం జరుగుతుందన్నారు. ఈ నెల 13, 14వ తేదీల్లో ఆదోని జోనల్ స్థాయి అవుట్డోర్ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు దాదాపు రెండువేల మంది దాకా పాల్గొంటారని, క్రీడ పోటీలకు వచ్చే విద్యార్థులకు భోజన వసతి కల్పించడం జరుగుతుందని తెలిపారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగే క్రీడా పోటీల కార్యక్రమాన్ని మీడియా మిత్రులు తప్పకుండా రావాలని కోరారు. క్రీడా పోటీలకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కరస్పాండెంట్లు వ్యాయామ ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవచూపి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రోటరీ క్లబ్ సభ్యులు జీవన్ సింగ్, సునీల్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, ప్రశాంత్ గాంధీ, సందీప్ రెడ్డి, సాబీర్ అహ్మద్, హుస్సేన్ బాష తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం : డబ్బా ఈరన్న

విశాలాంధ్ర - నందవరం: ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని కనకవీడు గ్రామ టీడీపీ అధ్యక్షులు డబ్బా ఈరన్న అన్నారు. శనివారం గ్రామంలోని టీడీపీ కార్యాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సదర్భంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో సమానత్వం, ప్రతి పేద వాడికి సమాన హక్కులు కల్పించిన వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రతి ఒక్కరికి విద్య అధించిన వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. దేశంలోని ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించేందుకే అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

త్రిసాయుధ దళాల సేవలు ప్రశంసనీయం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: త్రిసాయుధ దళాల పతాక దినోత్స వాన్ని పురస్కరించు కుని శనివారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తన వంతు విరాళాన్ని అందిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ రక్షణలో త్రిసాయుధ దళాల త్యాగాలు, సేవలు ఎనలేనివని, వారి కృషి దేశ ప్రజలకు ఎల్లప్పుడూ గర్వకారణమన్నారు. మాజీ సైనికుల సేవలు దేశ భద్రతా వ్యవస్థలో అత్యంత కీలకమని ప్రత్యేకంగా అభినందించారు. త్రిసాయుధ దళాల సంక్షేమార్థం ఏర్పాటు చేసిన ప్రత్యేక నిధికి విరాళాలు అందిస్తున్న ప్రజలందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. సేవా భావంతో ముందుకు వస్తున్న ప్రజల సహకారం ప్రశంసనీయ మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్, జిల్లా సైనిక సంక్షేమాధికారి ఎస్.ఆర్. రత్న రూత్, సూపరింటెండెంట్ మహేంద్రమ్మ, సిబ్బంది రఫీక్ అహ్మద్, పుష్పలత, క్యామరిన్ తో పాటు పలువురు మాజీ సైనికులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: అంబేద్కర్ సాధించిన హక్కులను కాపాడుకుం దామని పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు కరీం బాష సీపీఎం జిల్లా నాయకులు సుధాకర్‌లు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. శనివారం పట్టణంలోని జమ్మల మడుగు సర్కిల్ నందు బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కత్తి ఓబులేసు,ప్రజా సంఘం నాయకులు రాములమ్మ రంగమ్మ, ఓవయ్య, దిబ్బరాజు, కిరణ్, బుజ్జి, చక్రవర్తి, బాలయ్య, ఎగ్గోని, ఓబులేసు, ప్రమీళ, మురళి, శేఖరు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ నివాళులర్పించిన కూటమి నాయకులు : కోవెలకుంట్లలో కూటమి నాయకులు గుర్రప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చెన్న కృష్ణుడు, రాజు, శిలువయ్య, యేసయ్య ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. జనసేన నాయకులు గుర్రప్ప మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ దళితులకు మాత్రమే నాయకుడు కాదని యూనివర్సల్ లీడర్ అని కొనియాడారు. సమాజంలో అన్ని కులాలు ఆర్థికంగా సామాజికంగా గౌరవంగా జీవించాలనే సంకల్పంతో భారత రాజ్యాంగాన్ని రాశారన్నారు. అంబేద్కర్ కలలుగన్న సమ సమాజం వైపు అడుగులు మనం వేయాలన్నారు పిలుపునిచ్చారు.

ఘనంగా 63వ హెూంగార్డు వ్యవస్థాపక దినోత్సవం

హెూంగార్డ్స్ సంక్షేమానికి కృషి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : హెూంగార్డుల సంక్షేమానికి అండగా ఉంటామని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ హామీ ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయం నందు 63వ హెూంగార్డు వ్యవస్థాపక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ పాల్గొని హెూంగార్డుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిస్వార్థ సేవయే మా దృఢ నిశ్చయమనే ఉదేశ్యముతో నిష్కామ సేవ చేస్తున్న హెూంగార్డలందరికి అభినందనలు తెలిపారు. సమాజ సేవలో శాంతి భద్రతలు పరిరక్షించుటలో పోలిసులతో కలిసి పని చెయ్యడం గొప్పదని, పోలీసు సిబ్బందితో పోలిస్తే హెూంగార్డులకు సౌకర్యాలు తక్కువ ఉన్నా కూడా కొన్ని సంధర్భాలలో వారి కంటే ఎక్కువ సేవ చేస్తున్నారన్నారు. జిల్లాలో మొత్తం 397 మంది హెూంగార్డ్స్ శాంతి, భద్రతల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, క్రైమ్ కంట్రోల్, డ్రైవర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, దేవస్థాన భద్రత, తదితర సాంకేతిక కేటగిరీల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఎఎస్పీ మందా జావళి, ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్, ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్, ఎఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు బాబు, మంజునాథ్, సురేష్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రారంభమైన క్లస్టర్ యూనివర్సిటీ అంతర్ కళాశాలల టోర్నమెంట్

విశాలాంధ్ర - కల్లూరు: స్థానిక క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలో ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో క్లస్టర్ విశ్వవిద్యాలయ ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ పోటీలను క్లస్టర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. వెంకట బసవరావు ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభ సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థుల మానసిక, శరీరక ఎదుగుదలకు క్రీడలు దోహద పడతాయని క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని మూడు కళాశాలల విద్యార్థులు ఈ పోటీలలో చురుకుగా పాల్గొనాలని తెలిపారు. విద్యార్థులు విజయమే క్ష్యంగా నైపుణ్యాలను, తెలివితేటలను, మానసిక స్థిరత్వాన్ని నిరంతరం మెరుగుపరుచుకోవాలనే సందేశాన్ని అందించారు. ఎన్‌సిసి విద్యార్థుల పరేడ్ ప్రదర్శన చాలా బాగుందని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ జె.హేమంత్, ఎ.సత్యనారాయణ, డా.మాదన్న, ఎ.వెంకట స్వామి, డా.లక్ష్మణ గుప్త, జి.శ్రీనివాస్, నాగేశ్వర్ రావు, డా. ధర్మేందర్, డా.సుజాత, హేమలత, డా. వి.వింధ్య వాసినీ దేవి తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ సక్సెస్

విశాలాంధ్ర - సి.బెళగల్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకువచ్చిన 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం చేయాలని నిర్ణయిం చడం దారుణమని వైఎస్సార్ సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పేద, బడుగు, బలహీనవర్గాల వారి అభిప్రాయాల్ని సంత కాల రూపంలో సేకరించామని, ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. మండలంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తి కావడంతో శని వారం ఆ పేపర్లను మండల పార్టీ నాయకులు డాక్టర్ సతీష్‌కి అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేసిన మండల పార్టీ శ్రేణులను ఆయన అభి నందించారు. డాక్టర్ సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్‌పరం చేస్తే వైద్య విద్య పూర్తిగా కార్పొరేట్ కబంధ హస్తాల్లోకి వెళ్తుందని, ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే వైద్య కళాశాలల నిర్మా ణాన్ని పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైద్య విద్యను ప్రభుత్వమే పేద విద్యార్థులకు ఉచితంగా అందించాలన్నారు. ఈ నెల 13న అన్ని నియోజకవర్గాల నుంచి భారీగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఉన్న సంతకాల పత్రాలను ఓ ప్రత్యేక వాహనంలో కేంద్ర పార్టీ కార్యాలయం తాడే పల్లికి పంపిస్తామని తెలిపారు. ఈ నెల 16వ తేదీన కోటి సంతకాల సేకరణ, ప్రైవేటీకరణ వల్ల నష్టాన్ని తెలియజేసేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి గవర్నర్‌కి వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, కోడుమూరు మండల కన్వీనర్ రమేష్ నాయుడు, బూత్ కమిటీ జిల్లా కార్యదర్శి తులసి రెడ్డి, కోడు మూరు నియో జవర్గం డాక్టర్స్ వింగ్ విభాగం అధ్యక్షులు, కోఆప్షన్ సభ్యులు హారున్, మండల ట్రెజరర్ వెంకటేష్, మండల వైసీపీ ఉపాధ్యక్షులు లచ్చప్ప, మండల ప్రధాన కార్యదర్శి బాయి కాటి మద్దిలేటి పాల్గొన్నారు.

బెల్లగుండ ఆంజనేయస్వామి ఆలయం ప్రతి శనివారం భక్తులతో రద్దీ

విశాలాంధ్ర -ఆలూరు: ఆలూరు మండల కేంద్రం లోని పురాతన దేవాలయాల్లో ఒకటైన శ్రీ బెల్లగుండ ఆంజనేయస్వామి ఆలయం ప్రతి శనివారం భక్తుల రద్దీతో సందడిగా మారుతోంది. తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శనం కోసం భక్తులు కుటుంబ సమేతంగా తరలివస్తుండటంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక సంద్రంగా మారింది. జై హనుమాన్ జ్ఞాన నినాదాలతో ఆలయ వాతావరణం మార్మోగింది. ప్రతి శనివారం నిర్వహించే విశిష్ట పూజలు, వేద పారాయ ణాలు, హనుమన్ భక్తులను మరింత ఆకర్షిస్తున్నాయి. ఆలయ పురోహితులు శాస్త్రోక్త పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారి ఆశీర్వాదాన్ని పొందారు. క్యూల్లో భక్తులు శాంతంగా నిలుచుకుని స్వామి దర్శనం చేసుకునే విధంగా ఆలయ నిర్వాహకులు సమగ్రమైన ఏర్పాట్లు చేపట్టారు. పూజల అనంతరం ఆలయ కమిటీ నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఈ శనివారం కూడా ఎంతో భక్తిగా, సేవాభావంతో సాగింది. స్వామివారి అలయ ములో భోజన ప్రాసాదం స్వీకరిస్తే పుణ్యం కలుగుతుందనే భావనతో అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వంద లాది మంది భక్తులకు ప్రేమతో, ఆతిథ్యంతో వడ్డించిన అన్నప్రసాదం అందరినీ ఆకట్టుకుంది. అన్నప్రసాదం స్వీకరించిన భక్తులు మాట్లాడుతూ, బెల్లగుండ ఆంజనేయ స్వామి దయతో ఇక్కడ ప్రతి శనివారం ఆధ్యాత్మిక వాతావరణం మధురంగా ఉంటుంది. పూజలు, హనుమాన్ ఆశీర్వాదం, అన్నదానం ఇవన్నీ మనసుకు నెమ్మది, భక్తికి బలం, సేవాభావానికి ప్రేరణనిస్తాయి అని అభిప్రాయపడ్డారు. గ్రామస్థులు, దాతలు, భక్తులు సమష్టిగా చేస్తున్న ఈ సేవా కార్యక్రమం బెల్లగుండ ఆంజనేయస్వామి ఆలయాన్ని ప్రాంతంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కేంద్రంగా నిలబెడుతోంది.

శబరిమలకు బయలుదేరిన మాలాధారులు

విశాలాంధ్ర - రుద్రవరం : అయ్యప్ప నామ స్మరణతో మండల కేంద్రంలో శనివారం శబరి మలకు అయ్యప్ప మాలదారులు బయలు దేరారు. సుమారు 41 మంది అయ్యప్ప స్వాములు 41 రోజుల పాటు భక్తి శ్రద్ధలతో మండల దీక్షను పూర్తి చేసుకుని శబరిమల యాత్రకు బయలుదేరారు. గత 41 రోజులుగా స్వాములు ప్రతిరోజూ అత్యంత నియమనిష్టలతో, భక్తిశ్రద్ధలతో స్వామివారికి ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. దీక్షా విరమణలో భాగంగా సంప్రదాయబద్ధంగా ఇరుముడి కట్టుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హరిహర సుతుడిని దర్శించుకునేందుకు స్వామియే శరణం అయ్యప్ప అనే శరణుఘోషల మధ్య ప్రత్యేక వాహనంలో శబరిమలకు పయనమయ్యారు. ఈ యాత్రలో ఎలాంటి ఆటంకాలు కలగకూడదని, స్వామివారి కృప అందరిపై ఉండాలని గురుస్వాములు ప్రత్యేక పూజలు చేశారు. శబరిమలకు బయలుదేరిన స్వాములను సాగనంపేందుకు వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు భారీగా తరలివచ్చారు.

నేషనల్ డిగ్రీ కళాశాలలో క్యాంపస్ రిక్రూట్ మెంట్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నేషనల్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న 9మంది విద్యార్థులు ట్రూ ప్రాజెక్ట్స్ అనే హైదరాబాదుకు చెందిన కంపెనీలో నెలకు రూ.10 వేల స్టైఫెండ్‌తో ఇంటర్నషిప్ కు ఎంపికైనట్లు నేషనల్ విద్యా సంస్థల అధినేత డా.ఎస్.ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. శనివారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన విద్యార్థులకు కంపెనీ వారి ఆఫర్ లెటర్స్ ను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025- 2026 విద్యా సంవత్సరంలో తమ డిగ్రీ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు 6వ సెమిస్టర్ ఇంటర్నషిప్ లో భాగంగా ట్రూ ప్రాజెక్ట్స్ అనే కంపెనీ తమ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో సాఫ్ట్వేర్ ట్రైనీలుగా ముగ్గురు, డిజిటల్ మార్కెటింగ్ ట్రైనీలుగా ముగ్గురు, డాక్యుమెంట్ రైటర్ ట్రైనీలుగా ఇద్దరు, మొత్తం 9 మంది నెలకు రూ.10 వేల స్టైఫెండ్‌తో ఎంపికైట్లు చెప్పారు. వీరు మాత్రమే కాకుండా మిగిలిన ఫైనలియర్ విద్యార్థులకు కూడా హైదరా బాద్, బెంగుళూరు, చెన్నై నగరాలలో వివిధ కంపెనీలయందు రూ.10 వేల నుండి రూ.20 వేల స్టైఫెండ్‌తో ఇంటర్నషిప్ చేసుకొనే అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. తమ కళాశాల కల్పిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని విద్యార్థులు సద్విని యోగం చేసుకొని తమ కెరీర్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డి.వేణుగోపాల్, ప్లేసిమెంట్ ఆఫీసర్ సాయికుమార్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలకు కృషి చేద్దాం

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేద్దామని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల ఎదురుగా ఎమ్మార్పీఎస్ కార్యాలయం నందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందఠరేగా ఎమ్మార్పీఎస్ నంద్యాల సందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగరాజు రాష్ట్ర అధికార ప్రతినిధి కనిగిఎమ్మార్పీఎస్ నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగరాజు రాష్ట్ర అధికార ప్రతినిధి కంబగిరి స్వామి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ సమాజ స్థాపనకు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేశారన్నారు. బలహీన వర్గాల అభివృద్ధికి హక్కుల కోసం భారత రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించిన సీతామహాలక్ష్మి హెూటలుకు జరిమానా

విశాలాంధ్ర - బనగాన పల్లె: ప్లాస్టిక్ కవర్లు ఉపయోగించిన సీతా మహా లక్ష్మి హెూటల్ వారికి జరిమానా విధించి నట్లు డిప్యూటీ ఎంపీడీవో బాల ఆంజనేయులు తెలి పారు. పట్టణంనందు నా బనగానపల్లె, నా ఆరోగ్యంలో భాగముగా పట్టణం నందు ప్లాస్టిక్ వాడకాన్ని గ్రామ పంచాయతీ నిషేధం విధించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని పలుమార్లు వ్యాపారస్తులకు హెచ్చరించిననూ ఆర్టీసీ బస్టాండ్ సమీపములోని సీతా మహాలక్ష్మి హెూటల్ నందు ప్లాస్టిక్ కవర్స్ వాడుతున్నారనే సమాచారము రావడంతో తనిఖీ చేసి జరిమానా విధించినట్లు తెలిపారు. సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధానికి పట్టణ వ్యాపారస్తులు ప్రజలు సహకరించాలన్నారు.

ప్రభుత్వ సర్వేల పట్ల నిర్లక నిర్లక్ష్యం తగదు



విశాలాంధ్ర - చాగలమర్రి: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఎంపీడీఓ తాహీర్‌హుసేన్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ప్రభుత్వం చేపట్టిన సర్వేలపై జీఎస్‌డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడిఓ తారేకశ్వరి ఆధ్వర్యంలో సచివాలయాల సిబ్బంది తో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కౌసల్యం, వాట్సాప్ గవర్నెన్స్, తల్లికి వందనం ఈకేవైసీ,చైల్డ్ ఆధార్, మాన్‌డేటరీ బయోమెట్రిక్ అప్‌డేట్, సిటిజన్ ఈకేవైసీ తదితర సర్వేలను సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి రాజేంద్ర ప్రసాద్, ఎంసీఓ రాజ్‌కుమార్, పంచాయతీ కార్యదర్సులు, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర - పెద్ద కడబూరు: బలహీన వర్గంలో జన్మించి బడి బయటనే చదువుకొని అనేక అవమానాలు దిగ మింగి, ఉన్నత విద్య భ్యాసం చేసి ప్రపంచ మేధావిగా కీర్తించబడిన ఏకైక వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని టీడీపీ నాయకులు బొగ్గుల తిక్కన్న, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యువరాజు, ఉపాధ్యక్షులు సతీష్ అన్నారు. శనివారం మండల పరిధిలోని స్థానిక ఎస్సీ కాలనీలో టీడీపీ ఆధ్వర్యంలో, స్థానిక సచివాలయం-2 నందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వేరువేరుగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి, విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత, గొప్ప సంఘసంస్కర్త అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జకరయ్య, నాగరాజు, సామేలు, ఏసన్న, రాజ్ కుమార్, దేవపుత్ర, జయన్న, బజారి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల నల్ల బ్యాడ్జిలతో నిరసన

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నందు సహకార సంఘం ఉద్యోగుల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సహకారా సంఘాల రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అబ్దుల్ మునాఫ్ మాట్లాడుతూ జి.ఓనెం.36 వెంటనే అమలు పరిచి మా ఉద్యోగస్థులందరికి ప్రొసిడింగ్స్ ఇచ్చి డి.ఎల్.ఎస్.ఎఫ్ ఏర్పాటుతో జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులకు ప్రతి 5 సంవత్సరాలకు వేతన సవరణ చేయవలసి ఉండగా ఇప్పటి వరకు జరగనందున 2019,2024 తాలుకు పెండింగ్‌లో వున్న వేతన సవరణలు చేయాలని అప్పటివరకు మధ్యంతర భృతి ఇవ్వాలని తదితర ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ భూమా నారాయణ రెడ్డి కి సమ్మె నోటిస్ అందజేశారు. టంగుటూరు, నందవరం సీఈఓ లు దస్తగిరి, ఘన మద్దిలేటి,ఏఈఓ లు జీఎండి శామీర్,సురేంద్ర నాథ్ రెడ్డి, శివారెడ్డి, మహీంద్రా రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ అమీనా, అటెండర్ హుసేన్ వలి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

విశాలాంధ్ర - కల్లూరు : ఎంతో ముందు చూపుతో భారత ప్రజల భవిష్యత్తు అయిన రాజ్యాంగాన్ని రచించిన బిఆర్ అంబేద్కర్ ఆశయా లను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని క్లస్టర్ యూనివర్సిటీ ఇంచార్జ్ వీసీ ఆచార్య వి.వెంకట బసవరావు అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 70వ వర్ధంతి సందర్భంగా క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ కళాశాల ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య వి.వెంకట బసవరావు మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి ప్రపంచ మేధావి భారతీయులు కావడం గర్వకారణమన్నారు. ఆయన దేశం, దేశ ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేశారని గుర్తు చేశారు. విద్యార్థులు అంబేద్కర్ గురించి పూర్తిగా తెలుసుకుంటే ఎలాంటి అపజయాలనైనా ఎదుర్కోవచ్చునని నిరూపించారని తెలియజేశారు. క్లస్టర్ యూని వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ మానవ రూపంలో ఉన్న మహనీయుడని దేశం మొత్తం సమన్యాయం, సమానత్వం కలిగి ఉండాలని ఆయన కలలుగన్నారన్నారు. రాజ్యాంగ నిర్మాత అయినా భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.ఓబులేసు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా ఎదిగి భవిష్యత్తులో అంబేద్కర్ ఆశలను కొనసాగించాలని సూచించారు. బడుగు, బలహీన వర్గాలకు ఆధ్యుడైన అంబేద్కర్ అందరివాడు అన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ డీన్లు డాక్టర్ నాగరాజ్ శెట్టి, డాక్టర్ అక్తర్ భాను, డాక్టర్ మహమ్మద్ వాహిజ్, అధ్యాపకులు డాక్టర్ ఎల్లా కృష్ణ, డాక్టర్ బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్ వైరస్ తీవ్రమైన వ్యాధి కాదు

జిల్లాలో 50 కేసుల నమోదు

విశాలాంధ్ర - కర్నూలు : ప్రస్తుతం స్క్రబ్ టైఫస్ వైరస్ ప్రబలు తున్న నేపథ్యంలో వైద్యాధికారులు అప్రమత్తమ య్యారు. ఆ వ్యాధిపై ప్రజల్లో అవగాన కల్పిస్తు న్నారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి తీవ్రమైనది కాదని, తక్షణ చికిత్సతో పూర్తిగా నయమవుతుందని కర్నూలు డీఎంహెచ్వో డాక్టర్ ఎల్. భాస్కర్ తెలిపారు. రాష్ట్రంలోని స్క్రబ్ టైఫస్ కేసులు పెరుగుతున్న నేప థ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైందని రాష్ట్రంలో 2025లో 6778 అనుమానితుల నుంచి రక్త నమూనాలను సేకరించగా 1,346 కేసులు పాజిటివ్ నిర్ధారణ అయినట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 508 రక్తనమూనాలను సేకరించగా 50 మందికి స్క్రబ్ టైఫస్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయిందని డీఎంహెచ్వో తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలు నివారణ చర్యలను ఆయన వివరించారు. ఈ వ్యాధి సోకితే అధిక జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు ,దద్దుర్లు, పురుగు కుట్టిన కాటు వద్ద నల్లరంగు పట్టు, మూడు రోజులకు పైగా జ్వరం వస్తుందన్నారు. వ్యాధి నివారణకు వ్యవసాయ క్షేత్రంలో రక్షణ దుస్తులు ధరించాలని, దోమ తెరలు ఉపయోగించాలని, పొలాల్లో పొదల్లో బయట నిద్రించకూడదన్నారు. మూడు రోజులకు పైగా జ్వరం ఉంటే వెంటనే వైద్యున్ని సంప్ర దించాలన్నారు. ఇల్లును పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ఇది ప్రాణాంతకమైనది కాదని ఇది ఒరి యాంటియా సత్సుగముషి బ్యాక్టీరియా ద్వారా స్క్రబ్ టైఫస్ సంక్రమిస్తుంది. కీటకం కుట్టిన చోట నల్లటి మచ్చతో పాటు జ్వరం, తలనొప్పి, కండరాలు, నొప్పులు వంటి లక్షణాలు ఉంటాయి. సాధారణంగా యాంటీ. టిక్స్ మందులు ఇస్తే తగ్గిపోతుంది. ఈ వ్యాధికి డాక్సి సైక్లిన్ అజితోమె సిన్ వంటి మందులు వాడితే నయం అవుతుంది. జిల్లాలో పీహెచ్సీ, అర్బన్ హెల్త్ సెంటర్లు, సీహెచ్సీల్లో సరిపడా అందుబాటులో ఉన్నాయి. ఏలిసా పరీక్షల ద్వారా స్క్రబ్ టైఫస్ వ్యాధిని నిర్ధారణ చేయవచ్చన్నారు.